ఓన్లీ మండే.. త్రీ అవర్స్ లిమిట్!

- సోషల్ వెల్ఫేర్ ఆఫీస్‌లో నయా రూల్
- ఎక్కడా లేనివిధంగా విజిటింగ్ అవర్స్
- ఒక్క సోమవారమే ఆఫీస్‌కు రావాలి
- 2 నుంచి 5 గంటల వరకే పరిమితం
- తల్లిదండ్రులు, ఉద్యోగ సంఘాల ఫైర్

హైదరాబాద్, డిసెంబర్7 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యాలయంలో మరే సొసైటీలో, మరో ప్రభుత్వ కార్యాలయంలో లేని కొత్త నిబంధనలు అమలవుతున్నాయి. విజిటింగ్ అవర్స్‌ను మార్చి కేవలం సోమవారం ఒక్కరోజుకే పరిమితం చేశారు. అదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల మధ్య మాత్రమే అవకాశం ఇస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై విద్యార్థి, ఉద్యోగ సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. అదీగాక తల్లిదండ్రులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలు, గురుకుల సొసైటీల్లో ప్రధాన కార్యాలయాల్లో విజిటింగ్ అవర్స్ రోజూ మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు కొనసాగుతున్నాయి. నిర్దేశిత సమయాల్లో ఆయా శాఖల కమిషనర్లు, కార్యదర్శులు, ఉన్నతాధికారులు సైతం ప్రజలను నేరుగా కలవడం పరిపాటి. ఉద్యోగులు సైతం తమ సమస్యలను ఆయా పనివేళల్లోనే ప్రధాన కార్యాలయాలకు వెళ్లి ఉన్నతాధికారులకు విన్నవించుకుంటున్నారు. గురుకుల సొసైటీల్లోనూ ఇదే తరహా విజిటింగ్ అవర్స్ కొనసాగుతున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉద్యోగులే కాక విద్యార్థి, ఉద్యోగ సంఘాల నేతలు కూడా ఆ సమయంలో ఉన్నతాధికారులను కలిసి తమ వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను విన్నవించుకుంటున్నారు. విజ్ఞాపన పత్రాలను అందిస్తుంటారు. ప్రభుత్వం సైతం ప్రజాపాలన పేరిట వారంలో రెండురోజులపాటు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నది. కానీ ప్రస్తుతం సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ మాత్రం అందుకు భిన్నంగా విజిటింగ్ అవర్స్‌ను పూర్తిగా మార్చివేసింది. కేవలం సోమవారం ఒక్కరోజు మాత్రమే, అదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటలకే పరిమితం చేసింది. ఆ సమయంలోనే ప్రధాన కార్యాలయానికి రావాలని ఆంక్షలు విధించడం గమనార్హం.

ఉద్యోగులు ఉలుకరు.. పలుకరు

సోమవారం కాకుండా మరో రోజున ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సమస్యలు చెప్పుకుందామని ఎంతో ఆశతో వచ్చినా ప్రధాన కార్యాలయ ఉద్యోగులు కనీసం స్పందించడం లేదని విద్యార్థి, ఉద్యోగ సంఘాల నేతలు మండిపడుతున్నారు. ఏ సొసైటీలో లేనివిధంగా ఆంక్షలు విధించడమేమిటని వారు ప్రశ్నిస్తున్నారు. కార్యాలయానికి వచ్చే తల్లిదండ్రులు సైతం తీవ్ర అసహనం వ్యక్తంచేస్తున్నారు. ప్రధాన కార్యాలయానికి వచ్చినా ఉన్నతాధికారులెవరూ కలవడమే లేదని, కింద సెక్యూరిటీ సిబ్బందే అడ్డుకొని, వినతులను ఇన్‌వార్డ్‌లోనే ఇచ్చిపోవాలని చెప్తూ తిప్పి పంపుతున్నారని వాపోతున్నారు. ఇక తాము ఇచ్చిన ఫిర్యాదులు, వినతులపైనా స్పందించి చర్యలు తీసుకుంటున్నారా? అంటే అదీ లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ సొసైటీలో లేనివిధంగా ఇక్కడే విజిటింగ్ అవర్స్‌పై ఆంక్షలు ఎందుకని నిలదీస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా జోక్యం చేసుకోవాలని, గురుకులంలో నెలకొన్న సమస్యలను, పరిస్థితులను తక్షణమే సరిదిద్దాలని విద్యార్థి, ఉద్యోగ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థి వాటర్ బాటిల్లో గడ్డి మందు

- అలస్యంగా వెలుగులోకి ఘటన
- మహబూబాబాద్ జిల్లా చెర్లపాలెం సంక్షేమ హాస్టల్లో కాలం చెల్లిన మందులు
- విద్యార్థి బాటిల్లోకి గడ్డి మందు వాస్తవమే.. హెచ్ఎం బుచ్చయ్య, వార్డెన్ భాస్కర్

తొర్రూరు, డిసెంబర్ 7 : ఓ విద్యార్థి వాటర్ బాటిల్‌లో గడ్డి మందు వచ్చిన ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే.. చర్లపాలెం సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉంటూ, ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న ఓ విద్యార్థి వాటర్ బాటిల్‌లోకి గడ్డి మందు రావడంతో విషయాన్ని హాస్టల్ వార్డెన్‌కు తెలిపారు. వార్డెన్ భాస్కర్‌ను వివరణ కోరగా.. ఈ ఘటన హాస్టల్‌లో జరగలేదని, విద్యార్థి పాఠశాలకు వెళ్లిన క్రమంలోని జరిగి ఉంటుందని తెలిపారు. హెచ్ఎం బుచ్చయ్యను వివరణ కోరగా.. విద్యార్థి వాటర్ బాటిల్‌లో గడ్డిమందు కలవడం వాస్తవమేనని అంగీకరించారు. కొద్దిరోజుల క్రితం పాఠశాల పరిసరాల్లో పిచ్చి మొక్కలు ఉండడంతో గడ్డి మందు తెప్పించామని, ఆ మందు విద్యార్థి బాటిల్లోకి ఎలా వెళ్లిందో తెలియని చెప్పారు.

హాస్టల్‌లో కాలం చెల్లిన మందులు..

చెర్లపాలెం సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులకు కాలం చెల్లిన మందులను వైద్య ఆరోగ్యశాఖ అందించినట్టు హాస్టల్ సిబ్బంది తెలిపారు. తాము ఇటీవలే హాస్టల్‌లో హెల్త్ క్యాంపు పెట్టి విద్యార్థులకు పరీక్షలు చేసి సరైన మందులే ఇచ్చామని వైద్య సిబ్బంది పేర్కొన్నారు.

మార్కులు తక్కువ వచ్చాయని మందలించిన తల్లిదండ్రులు

- మనస్తాపంతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

మేఘన(ఫైల్)

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 7 : మార్కులు తక్కువగా వచ్చాయని తల్లిదండ్రులు మందలించడంతో ఓ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. త్రీ టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని ప్రగతినగర్‌కు చెందిన కేశబోయిన మేఘన (17) లక్ష్మీదేవిపల్లి మండలంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది. తండ్రి శ్రీనివాసరావు ట్రాలీ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల కళాశాలలో జరిగిన వారాంతపు పరీక్షల్లో మేఘనకు మార్కులు తక్కువగా రావడంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో క్షణికావేశానికి లోనై ఇంట్లో చున్నీతో ఉరి వేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు మేఘనను వెంటనే దవాఖానకు తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్టు నిర్ధారించారు. త్రీ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మంత్రి పొన్నంకు వినతిపత్రం సమర్పిస్తున్న ఆటో యూనియన్ నేతలు

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబరు 7(నమస్తే తెలంగాణ): రూ.5 లక్షల ప్రమాదబీమా రెన్యూవల్ చేయించి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని ఆటో యూనియన్ల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను బీఆర్‌టీయూ అధ్యక్షుడు వేముల మారయ్య, ఏఐటీయూసీ నేత వెంకటేశం, టీఏడీయూ నేత సత్తిరెడ్డి తదితర జేఏసీ నాయకులు శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు.

విద్యార్థి ఆత్మహత్యాయత్నం

- సీనియర్లు వేధిస్తున్నారని మనస్తాపం
- పురుగుల అన్నం పెడుతున్నారని విద్యార్థుల ఆరోపణ
- బాధితుల పై చర్యలు తీసుకోవాలి : ఎన్టీవీఎస్ డిమాండ్

మహబూబాబాద్ జిల్లా గూడూరు నీహెచ్‌నీలో చికిత్స పొందుతున్న రుత్విక్, విద్యార్థులను విచారిస్తున్న ఎస్సై

గూడూరు, డిసెంబర్ 7 : ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే.. గూడూరు బాలుర ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో ఈసం రుత్విక్ ఆరో తరగతి చదువుతున్నాడు. హాస్టల్‌లో ఉంటున్న సీనియర్లు తనను తరచుగా వేధించడంతో మనస్తాపం చెంది శనివారం అలర్జీకి రాసుకునే లిక్విడ్‌ను తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే గ్రహించిన తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు, వార్డెన్‌కు సమాచారం ఇవ్వడంతో వారు మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. ఎస్సై గిరిధర్‌రెడ్డి దవాఖానకు చేరుకుని విచారించగా సీనియర్లు వేధిస్తున్నారని బాధిత విద్యార్థి తెలిపాడు. వసతి గృహానికి వెళ్లి విద్యార్థులను విచారించారు. హాస్టల్‌లో పురుగుల అన్నం పెడుతున్నారని, వసతులు సరిగా లేవని, నిద్రిస్తున్న సమయంలో సీనియర్ విద్యార్థులు తమ దుప్పట్లను తీసుకెళ్తున్నారని విద్యార్థులు ఆరోపించారు.

సమస్యల వలయంలో సంక్షేమ గృహాలు : ఎన్టీవీఎస్

రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని నవ తెలంగాణ విద్యార్థి సంఘం (ఎన్టీవీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు బానోత్ రామన్ననాయక్ ఆరోపించారు. సంక్షేమ హాస్టళ్లలో ప్రతిరోజూ ఏదో ఒక ఘటన జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.

టీచర్ తిట్టాడని..

- ఉరేసుకున్న పదో తరగతి విద్యార్థి.. పరిస్థితి విషమం

శేరిలింగంపల్లి, డిసెంబర్ 7: గోడ కుర్చీ వేయించటంతోపాటు అందరి ముందే టీచర్ తిట్టాడనే మనస్తాపంతో పదో తరగతి విద్యార్థి ఆత్మహత్యకు యత్నించాడు. రాయదుర్గం డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సతీశ్ కుమార్ కథనం ప్రకారం స్థానిక నాగార్జున హైస్కూల్‌లో ఈ నెల 4న మ్యాథ్స్ టీచర్ అబ్దుల్ సహీం విద్యార్థి బాలును లెక్కలు సరిగా చేయటం లేదని గోడ కుర్చీ వేయించాడు. తోటి విద్యార్థుల ముందే తిట్టాడు. మనస్థాపానికి గురైన బాలు.. ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. బాలు తల్లి శోభ గుర్తించి, పక్కింటి వారి సాయంతో బాలును దవాఖానకు తరలించారు. బాలు పరిస్థితి విషమంగా ఉన్నదని, వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్టు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

ఎక్కడికక్కడ గురుకుల బాటను అడ్డుకున్న పోలీసులు

కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

న్యూస్‌నెట్‌వర్క్, డిసెంబర్ 7: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు గురుకుల బాట పడుతున్నారు. ఇందులో భాగంగా ఆయా జిల్లాలో పార్టీ నాయకులు గురుకులాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. మెరుగైన భోజనం అందుతుందా అని ఆరా తీశారు. బీఆర్ఎస్ నాయకులు కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్‌లోని గిరిజన గురుకుల పాఠశాల వెళ్లగా.. అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో నాయకులు అక్కడే బైఠాయించారు. ఆందోళనకు దిగిన వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హనుమకొండ జిల్లా వేలేరు మండలం గొల్లకిష్టంపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బీఆర్ఎస్ నాయకులు సందర్శనకు వెళ్లగా.. పోలీసులు అడ్డుకున్నారు. పాఠశాలలోకి వెళ్లిన మహిళలను బలవంతంగా బయటికి పంపారు. మంచిర్యాల జిల్లాలోని పలు మండలాల్లో శనివారం చేపట్టిన బీఆర్ఎస్ గురుకుల బాటను అడ్డుకోవడంపై బీఆర్ఎస్ నాయకులు ఫైర్ అయ్యారు. మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో గల మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించడానికి శుక్రవారం రాత్రి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను సిబ్బంది అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. పాఠశాల గేటు ఎదుట ధర్నా చేసి సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చెన్నూర్ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలై బీసీ (బాలుర) గురుకులాన్ని బీఆర్ఎస్ నాయకులు సందర్శించారు. భోజనాన్ని తిని రుచి చూశారు. నాణ్యతగా లేకపోవడంపై ప్రిన్సిపాల్ కేవీఎం ప్రకాశ్‌రావును ప్రశ్నించారు. లక్షెట్టిపేట పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నడిపల్లి విజిత్‌రావు సందర్శించారు. కిచెన్‌లో వంటకు ఉపయోగించే సామగ్రిని పరిశీలించారు. జైపూర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను రాజారమేశ్ సందర్శించారు. విద్యార్థుల సంఖ్య.. హాజరుశాతం గురించి ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదోతరగతి విద్యార్థుల గదిలోకి వెళ్లి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? కూరగాయలు ఏ రోజుకు ఆ రోజు తీసుకువస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు.

డీజిల్ ఆటోలు ఔటర్ అవతలకే!

మొదటిపేజీ తరువాయి...

పాల్పడగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరో షాక్ ఇవ్వడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం జరిగిన విజయోత్సవాలలో మాట్లాడుతూ.. డీజిల్ ఆటోలన్నింటినీ ఔటర్ రింగ్‌రోడ్డు అవతలికి తరలించాలని, వాళ్లందరూ ఎల్‌క్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేస్తే ఎటువంటి రాయితీలు ఇవ్వగలమో పరిశీలించాలని రవాణా మంత్రికి సూచించారు. నగరంలో తిరగుతున్న డీజిల్ ఆధారిత ఆటోలన్నింటినీ నగరం బయటకు పంపించడం ద్వారా నగరాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దాలని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై ఆటో డ్రైవర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉచిత బస్సు పథకం వల్ల నష్టపోతున్నామని, తమను ఆదుకోవాలని కోరుతూ వివిధ రూపాల్లో ఆందోళన చేస్తుండగా.. డీజిల్ ఆటోలను నగరం వెలుపలికి తరలించాలని ఆదేశించడం ఏమిటని వాపోతున్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకుంటూ కూర్చొన్నట్టు.. ఆటో డ్రైవర్ల బతకులు ఆగమైతుంటే ముఖ్యమంత్రిలో మాత్రం చలనం లేదని మండిపడుతున్నారు. ఆటో డ్రైవర్లు అంటే ముఖ్యమంత్రికి ఎందుకంత పగ అని ప్రశ్నిస్తున్నారు. నగరాన్ని కాలుష్యరహితం చేయాలంటే.. కాలుష్య కారక కంపెనీలు, ఫార్మా ఇండస్ట్రీలపై చర్యలు తీసుకోవాలని.. కానీ ఆ దమ్ము సీఎంకు లేదని విమర్శించారు. నగరంలో 1.30లక్షల మంది ఆటో డ్రైవర్లను బలిపశువులు చేసిన పాపం సీఎం రేవంత్‌రెడ్డిదేనని పేర్కొన్నారు.

వైరల్‌గా ఆటోవాలాల సూసైడ్ రిపోర్ట్..!

రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకున్న ఆటోడ్రైవర్ల వివరాలతో 'ఆటోడ్రైవర్ల సూసైడ్ రిపోర్ట్' సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు స్కీం ప్రవేశపెట్టినప్పటి నుంచి 50 మందికి పైగా ఆటోడ్రైవర్లు చనిపోయారంటూ వారి పేర్లను షేర్ చేశారు. ఆ లిస్ట్‌కు పేపర్ క్లిప్పింగ్స్, టీవీ చానెళ్ల వీడియోలు జతచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఆటో డ్రైవర్లను ఆదుకోవాల్సిన ప్రభుత్వమే వారి చావులపై హేళనగా మాట్లాడుతున్నదని నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. మృతుల ఫొటోలను షేర్ చేస్తూ వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు. ఆటోడ్రైవర్లు చనిపోతే వర్తించే ప్రమాద బీమా రూ.5 లక్షలు పథకం సైతం రెన్యువల్ చేయని కాంగ్రెస్ సర్కార్ అంటూ డ్రైవర్ల జేఏసీ విమర్శించింది.

మంత్రి పొన్నంకు వినతిపత్రం సమర్పిస్తున్న ఆటో యూనియన్ నేతలు

ఉచితంగా ఎలక్ట్రిక్ ఆటో ఇవ్వగలరా?

ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా అనాలోచిత నిర్ణయాలు అమలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి. ఇప్పటికే ఉచిత బస్సు స్కీంతో ఆటో డ్రైవర్ల బతుకు రోడ్డున పడింది. వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం కనీసం వారి సమస్యలు వినడానికి కూడా ఆసక్తి చూపడం లేదు. ఈ సమస్యను పరిష్కరించకుండానే డీజిల్ ఆటోలను ఔటర్ దాటిస్తామనడం దారుణం. దమ్ముంటే ఎలక్ట్రిక్ ఆటోలను డ్రైవర్లకు ఉచితంగా ఇవ్వాలి. సమస్యలపై మాట్లాడకుండా ఆటో డ్రైవర్ల ఉద్యమాన్ని రాజకీయంగా చూస్తుండటం సహేతుకం కాదు. డీజిల్ ఆటో డ్రైవర్లందరూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం.

- వేముల మారయ్య, అధ్యక్షుడు, బీఆర్‌టీయూ రాష్ట్ర ఆటో యూనియన్.

ఇప్పటికే బతకలేక చస్తున్నాం

సీఎం వ్యాఖ్యలు బాధాకరం. ఆటో డ్రైవర్లంటే ఆయనకు ఎందుకంత కోపమో అర్థం కావడం లేదు. మేం గరీబోళ్లం. ఇప్పటికే ఉచితబస్సుతో నష్టపోతున్నాం. ప్రభుత్వం ఏడాదికి రూ.12వేలు ఇస్తామని ఇవ్వడం లేదు. కొంతమంది డ్రైవర్లు అప్పులు, ఈఎంఐలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రభుత్వం మాకు సాయం అందిస్తుందని ఎదురుచూస్తుంటే.. మరింత నరక కూపంలోకి నెట్టేసేఈ డీజిల్ ఆటోలను తరలిస్తామని సీఎం చెప్పడం సిగ్గుచేటు. ఇలాంటి సర్కార్‌ను ఎక్కడా చూడలేదు.

-రామాంజనేయులు, ఆటో డ్రైవర్.

సంక్షేమ బోర్డు ఏమాయె?

ఆటో డ్రైవర్లందరం సాయం కోసం ఎదురుచూస్తుంటే దానిపై అది మాట్లాడకుండా సీఎం మాపై ఎదురుదాడికి దిగుతున్నారు. ఇది విడ్డూరంగా ఉంది. ఆటో డ్రైవర్లు చస్తుంటే సీఎం పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారు. ఆటోడ్రైవర్ల ఓట్లతోనే కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటైందనే విషయాన్ని సీఎం గుర్తు పెట్టుకోవాలి. డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని మాటిచ్చి దానిని మరిచిపోయారు. కాంగ్రెస్ సర్కార్‌కు బుద్ధి చెప్పే రోజులు వస్తాయి.

-శ్రీనివాస్, ఆటో డ్రైవర్.

హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం గర్నిశపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎంఈవో పులి ఆనందం

బిల్లులు మంజూరు చేయిస్తాం

- మధ్యాహ్న భోజన నిర్వాహకులకు నచ్చజెప్పిన ఎంఈవో

ఐనవోలు, డిసెంబర్ 7 : హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం గర్నిశపల్లి ప్రాథమిక పాఠశాలలో సమస్యలపై 'నమస్తే తెలంగాణ' మెయిన్ పేజీలో 'ఉపాధ్యాయులే వంట మనుషులై' అనే శీర్షికతో కథనం శుక్రవారం ప్రచురితమైంది. దీంతో స్పందించిన ఎంఈవో పులి ఆనందం శనివారం గర్నిశపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజనం నిర్వాహకులతో మాట్లాడారు. ప్రభుత్వంతో మాట్లాడి పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయిస్తామని వారికి నచ్చజెప్పారు. దీంతో నిర్వాహకులు మధ్యాహ్న వంట చేసి విద్యార్థులకు వడ్డించారు. ఆయన వెంట హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఉన్నారు.

'గురుకులాల బలోపేతానికి సహకరించాలి'

హైదరాబాద్, డిసెంబర్7 (నమస్తే తెలంగాణ): గురుకుల పాఠశాలలను బలోపేతం చేసేందుకు అన్ని రాజకీయపార్టీలు సహకరించాలని గురుకుల జేఏసీ నేతలు విజ్ఞప్తి చేశారు. జేఏసీ కేంద్ర కార్యాలయంలో శనివారం నేతలు సమావేశమయ్యారు. ఉమ్మడి ఏపీలో కేవలం 300లోపే ఉన్న గురుకులాలు, తెలంగాణ ఏర్పాటు తర్వాత 1023కు పెరగడం అభినందనీయమని, గురుకుల విద్యావ్యవస్థపై ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. గురుకులాల్లో ఇటీవలి ఘటనలు దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేశారు. గురుకులాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో జేఏసీ నేతలు మామిడి నారాయణ, మధుసూదన్, జనార్దన్, అలగోని నరసింహులు గౌడ్, గణేశ్, భిక్షంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ చేపట్టాలి'

హైదరాబాద్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మూర్తి, నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం ఇంటర్మీడియట్ బోర్డు ముందు చేపట్టిన ధర్నాలో వారు మాట్లాడారు. నారాయణ, శ్రీచైతన్య విద్యా సంస్థల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ఫీజు కోసం వేధింపులతో పాటు ర్యాంక్‌లు, మార్కుల కోసం తీవ్ర ఒత్తిడి కలిగించడంతోనే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు. అనుమతి లేని కళాశాలలు, పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఎస్ఎఫ్ఐ లీడర్లు కిరణ్, అశోక్‌రెడ్డి, లెనిన్, చరణశ్రీ, శ్రీమాన్, నాగేందర్, శివ, స్టాలిన్, లిఖిత్‌కుమార్, విఘ్నేశ్, మనోజ్, అరుణ్, లక్ష్మణ్, భగత్ పాల్గొన్నారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★రెడ్డి:28 Yrs, 6'2", MS, 160 K, USA Citizen గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★రెడ్డి:28 Yrs, 6 Ft, MBBS, MS, Dr. గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★కాపు:26 Yrs, 6'4", B.Tech, (MBA) (IIM), 20 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★మున్నూరుకాపు:29 Yrs, 5'8", M.Tech., (IIT) SWE, 20 Lakhs P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★పద్మశాలి:28 Yrs, 5'9", B.Tech., SWE, 11 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444

★ముదిరాజ్:28 Yrs, 5'5", MS, UK, SWE, 3 Lakhs P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★మాల: 29 Yrs, 5'9", B.Tech, (IIT), SWE, 50 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444

★మాదిగ: 28 Yrs, 5'7', B.Tech., Central Govt. Job, 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★ లింగాయత్ CASTE NO BAR: 26 Yrs, 5'7", MBBS, MD, Doctor, 2 Lakhs P/M గల వరునికి తగిన వధువు కావలెను. 7202930999

★ మున్నూరుకాపు: II Match: 32 Yrs, 5'9", B.Tech., Business, 10 Lakhs P/M గల వరునికి Any వధువు కావలెను. 9248064777

వరుడు కావలెను

★ రెడ్డి:27 Yrs, 5'6", MS, USA, SWE, 100K P/A, H1B గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★రెడ్డి:28 Yrs, 5'7", MS, CANADA, 80 K SWE గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★కాపు:26 Yrs, 5'5", B.Tech., SWE, USA, 100K P/A గల వధువుకు వరుడు కావలెను. 9246960888

★మున్నూరుకాపు:30 Yrs, 5'5", MBBS, MS, Dr. వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★పద్మశాలి:25 Yrs, 5'3", MBA, SWE, 35,000/- PM గల వధువుకు వరుడు కావలెను. 9701960229

★క్షత్రియ:30 Yrs, 5'4", B.Tech SWE, 18 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444

★ముదిరాజ్:28 Yrs, 5'1", B.Tech, SWE, 9 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★SC మాల: 28 Yrs, 5'1" B. Pharmacy, Pvt. Job, 25,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★మాదిగ: 34 Yrs, 5'6", B.Tech, SWE, 30 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★II MATCH CAST NO BAR: 30 Yrs, 5'7", B.Tech, SWE, 30,000/- PM గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

వేదికలు

★ఫ్రీ: అన్ని కులముల/మొదటి/రెండవ/లేటు...వధువు'/వరుల వివాహ సంబంధములకై మీ ఫొటో, బయోడేటా, మా వాట్సాప్ నెంబరు (9291503949)కు పంపించగలరు. ''మా సేవ'' మ్యారేజ్ బ్యూరో (Since 1998) Ph: 9291503949

★ Sri Shakti Ganesh Marriage Bureau. Events,Catering (ALL HINDU CASTES) Ph: 7095422426, 9705490653

వేదికలు

★ఫ్రీ రిజిస్ట్రేషన్: కాపు, మున్నూరుకాపు వధూవరులకు స్వయంవరం, 15 డిసెంబర్ 2024. వేదిక: కమలానగర్ వెల్ఫేర్ ఆఫీస్. EC